# దళారులకు విక్రయించి మోసపోవద్దు

- కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి
- ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తిమ్మాపూర్, నమస్తేతెలంగాణ:** అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం దళారులకు విక్రయించి మోసపోవద్దని కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి సూచించారు. మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో 'మహాత్మా' గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. 'ఏ' గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ.1590, 'బీ' గ్రేడ్‌కు రూ.1550 చెల్లిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మనపెల్లి శ్రీనివాస్ రావు, వీఆర్‌ఓ మూర్తి, నాయకులు ఎన్నం బాల్ రెడ్డి, బండ మీది రాజు, సిరిగినేని కొండల్‌రావు, దుబ్బగుంటి వెంకటరెడ్డి, బండమీది అజయ్, ఎన్నం మల్లారెడ్డి, వంగాల లింగారెడ్డి, ఎన్నం మల్లారెడ్డి, బండిమీది అంజయ్య, తమ్మనవేణి శ్రీనివాస్, దొంత లక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు రేణుక, అలువాల వసంత, గాజుల అరుణ, కవ్వంపల్లి శ్యామల, కాంపెల్లి సోని, దొంత లావణ్య, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి

## బాధిత కుటుంబాలకు పరామర్శ



బాధితులకు నగదు అందజేస్తున్న ఎంపీటీసీ దంపతులు

**శంకరపట్నం:** కేశవపట్నంలోని ఎస్సీ-బీసీ కాలనీలో మంగళవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో రెండు ఇండ్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధితులను బుధవారం జడ్పీటీసీ పొద్దుటూరి సంజీవ రెడ్డి, తహసీల్దార్ రాజేశ్వరి పరామర్శించారు. గుర్రం ఆగయ్య, మాచమల్ల సుదర్శనం కుటుంబాలకు తహసీల్దార్ రాజేశ్వరం 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సాయం అందజేస్తామని బాధితులకు ఆమె భరోసా ఇచ్చారు. జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కాగా ఎంపీటీసీ బండారి స్వప్న-తిరుపతి దంపతులు బాధితులకు రూ. 5 వేల నగదు, అల్లెంకి తిరుపతయ్య, బాలసాని రాజయ్యలు 30 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. సర్పంచ్ మోత్కూరి రమాదేవి, వైస్ ఎంపీపీ పర్శరాములు, ఎంపీటీసీ గుర్రం రామస్వామి, గిర్దావర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సమ్మయ్య, వీఆర్వోలు అశోక్, శ్రీనివాస్, రేషన్ డీలర్లు పంజాల పర్శరాములు, బక్కి చంద్రయ్య, తదితరులున్నారు.



బాధితులకు బియ్యం అందజేస్తున్న తహసీల్దార్ రాజేశ్వరి

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

**తిమ్మాపూర్ రూరల్:** గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికుల వేతనాలు పెంచి, ట్రెజరీ ద్వారా చెల్లించాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసెంబ్లీలో ప్రస్తావించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే చిత్రపటానికి బుధవారం అల్గునూర్‌లో గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు పాలాభిషేకం చేశారు. అలాగే తమను క్రమబద్ధీకరించి, కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం కిష్టయ్య, పంచాయతీ ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు ముంజ తిరుపతి గౌడ్, కారోబార్ చిందం లక్ష్మణ్, సిబ్బంది సిరిసిల్ల నాగరాజు, జహీర్, మేడి రాములు, దాసం రమేశ్, తాటిపెల్లి శంకర్, జిల్లెల్ల లక్ష్మణ్, నర్సయ్య, సిరిసిల్ల రాములు, మారాజు మల్లేశం, లక్ష్మీరాజం, అజేయ్, గంగాధర్, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

**మానకొండూర్:** గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికుల వేతనాలు పెంచి ట్రెజరీ ద్వారా చెల్లించాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసెంబ్లీలో ప్రస్తావించడంపై తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మోడుంపల్లి నర్సయ్య, కార్యదర్శులు తాళ్లపెల్లి అంజయ్య, జన్నారం రమేశ్, కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే రసమయికి కృతజ్ఞతలు తెలిపారు.



తిమ్మాపూర్ రూరల్:సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి



మాట్లాడుతున్న శిక్షకురాలు రేవతి తుంగ

**తిమ్మాపూర్, నమస్తేతెలంగాణ:** విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అంతర్జాతీయ నైపుణ్య శిక్షకురాలు రేవతి తుంగ పిలుపు నిచ్చారు. రామకృష్ణకాలనీలోని 'జ్యోతిష్మతి' ఇంజినీరింగ్ కళాశాలలో తృతీయ, నాల్గో సంవత్సరం విద్యార్థులకు 'బహుళ జాతి సంస్థల్లో ఇంటర్వ్యూలు'ను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంత మంది విద్యార్థులకు అపారమైన తెలివితేటలు, సాంకేతిక పరిజ్ఞానం ఉన్నప్పటికీ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. దీనికి ప్రధానమైన కారణం విద్యార్థులు మౌళిక పరీక్షలను ఎలా ఎదుర్కోవాలో తెలియకపోవడమేనని అన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం, ధైర్యంతో ఇంటర్వ్యూలను జయించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. 'జ్యోతిష్మతి' విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు మాట్లాడుతూ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు, సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ అధికారి విశ్వప్రకాశ్ బాబు, మార్క్స్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధి మహేశ్‌కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ

- మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్

**మానకొండూర్:** జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన 'మానకొండూర్ అసెంబ్లీ కాంగ్రెస్ కమిటీ ఎల్‌డీఎంఆర్‌సీ( లీడర్‌షిప్ మిషన్ ఇన్ రిజర్వుడ్ కానిస్టెన్సీ) సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో వెల్లడించారు. 'ఎల్‌డీఎంఆర్‌సీ'లో భాగంగా ఇప్పటికే 31 నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయడానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఏఐసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొప్పుల రాజు, కన్వీనర్ సరిళ్ల ప్రసాద్, పీసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో బూత్‌కమిటీ సభ్యుడి నుంచి ఏఐసీసీ అధ్యక్షుడి వరకు పార్టీకి సంబంధించిన కార్యాచరణ, తదితర విషయాలను ప్రతి కార్యకర్త తెలుసుకునేందుకు 'శక్తి' అనే యాప్ ద్వారా పూర్తి సమాచారం అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 6లోపు గ్రామకమిటీలను, 7 నుంచి 14వ తేదీ వరకు బూత్‌స్థాయి నుంచి జాతీయస్థాయి కమిటీలను నియమించనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు పడాల శంకరయ్య, యాళ్ల వెంకటరెడ్డి, పెండ్యాల రాంరెడ్డి, గడమల్ల వెంకటయ్య, గోశెట్టి సత్యం, ఆరెల్లి సంపత్‌గౌడ్, పెంచాల రాజయ్య, శంకర్, తదితరులున్నారు.

## ఆవిర్భావ వేడుకలు

**మానకొండూర్:** ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పల్లెమీద చౌరస్తా వద్ద సంఘం జెండాను బుధవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల సమ్మయ్య ఆవిష్కరించారు. అనంతరం కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈనెల 9, 10, 11 తేదీల్లో చేపట్టే 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు కోమకుల కైలాసం, ప్రధాన కార్యదర్శి యెడబోయిన జగన్, నాయకులు ఆపరాజు నాంపల్లి, పోగుల భూమయ్య, బండి రవీందర్, శనిగరం శంకర్, పోగుల గంగయ్య, రాజయ్య, రంగస్వామి, లక్ష్మయ్య, కుమారస్వామి, పోచయ్య, రమేశ్, కనుకయ్య, అంకూస్, లచ్చయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

## ప్రజ్ఞతోనే అసలైన ప్రగతి

**తిమ్మాపూర్ రూరల్:** విద్యార్థి దశలో నేర్చుకున్న విజ్ఞాన వివేకాల ద్వారానే అత్యున్నత శిఖరాలకు చేరుతూ ప్రగతి బాటలో నడుస్తారని శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. శ్రీ చైతన్య ఎంబీఏ కళాశాల సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన 'ప్రజ్ఞ-2017' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉన్నత విద్యనభ్యసించే యువత తరగతి గదిలో పాఠ్యాంశాలతో పాటు సంస్కార సంపదను, సమకాలీన సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం నిర్వహించిన బిజినెస్ క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే.నీలిమా, అధ్యాపకులు రాంనరేష్, యశోద, కే. జయపాల్, సుమారు 150మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తింపు కార్డుల పంపిణీ



గన్నేరువరంరూరల్: గుర్తింపు కార్డు అందజేస్తున్న ఏఈఓ

**గన్నేరువరం:** మండల కేంద్రంలోని డీసీఎంఎస్‌లో బుధవారం పత్తి రైతులకు ఏఈఓ స్వప్న గుర్తింపు కార్డులు అందజేశారు. పత్తి కరీంనగర్‌లోని వ్యవసాయ మార్కెట్‌లో విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండేలా చూసుకోవాలని, బ్యాంకు ఖాతా, పట్టా పాసు పుస్తకం జిరాక్స్ ప్రతులు వెంట తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ నిర్వాహకుడు బొడ్డు బాలయ్య, బోయిని ఆంజనేయులు, రామకృష్ణ, దత్తాద్రి, తదితరులున్నారు.

**గన్నేరువరం రూరల్:** మండలంలోని గుండ్లపల్లి, హన్మాజీపల్లి గ్రామాల్లో పత్తి రైతులకు బుధవారం ఏఈఓ స్వప్న గుర్తింపు కార్డులు అందజేశారు. సర్పంచ్ అనుమాసుల సర్వవ్వ, ఏఈఓ సౌమ్య, ఏఎస్‌ఓ ఒరుగంటి సంపత్, డీసీఎంఎస్ నిర్వాహకుడు తిరుపతి గౌడ్, డీలర్ వంగాల నాగిరెడ్డి, రైతులు చంద్రారెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి ఉన్నారు.

## కుల వృత్తులకు చేయూత

**తిమ్మాపూర్, నమస్తేతెలంగాణ:** ముఖ్యమంత్రి కేసీఆర్ కుల వృత్తులకు చేయూత ఇస్తున్నారని రేణికుంట సర్పంచ్ బొల్గం సుధాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందజేసిన 27 వేల చేప పిల్లలను బుధవారం రేణికుంటలోని పెద్దమ్మ చెరువులో పోశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మత్స్యకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీటీసీ బోయిని రేణుక, మత్స్యకారుల సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు గోనేల భూమయ్య, నాయకులు గోనేల సంపత్, పండగ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'విజయవంతం చేయాలి'

**మానకొండూర్:** ఎల్‌ఎండీ కాలనీలోని 'శ్రీ చైతన్య' ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 5న ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే 'సార్వజనికోత్సవ సభ'ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి రంగుభాస్కరాచారి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సభకు అఖిల భారతీయ ప్రధాన కార్యదర్శి సురేష్‌జీ జోషి హాజరవుతున్నట్లు తెలిపారు. నాయకులు తిరుపతి, నర్సింహారెడ్డి, జీడి సదయ్య, సంపత్, విష్ణువర్ధన్‌రెడ్డి, రాపాక ప్రవీణ్, సంపత్, తిరుపతి, శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్, టీ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**మానకొండూర్ రూరల్:** గట్టుదుద్దెనపల్లిలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కత్తి రమేశ్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబాన్ని బుధవారం గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాకల రాములుగౌడ్, జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతిగౌడ్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్‌లు పరామర్శించారు. వారి వెంట రావుల శ్రీనివాస్ గౌడ్, వీరాస్వామి తదితరులున్నారు.